వాలంటీర్ల సేవలు అభినందనీయం

డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-మెంటాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ ఊహించిన దానికంటే ఎక్కువ సేవలు అందిస్తుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిధంగా కృషి చేస్తూ ఇంటి ముందుకే సేవలు అందిస్తున్న వాలంటీర్లకు వందనం అభివందనం అని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర అన్నారు. ఆదివారం మండలంలోని కుంటినవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాలంటీర్లను అభినందించి ఉత్తమ వాలంటీర్లకు పలు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని తలపించేలా గ్రామసచివాలయ వ్యవస్థతోపాటు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని ఆయన ఆశయాలు నెరవేర్చే గొప్ప సైనికుల వాలంటీర్లు వారి సేవలను ప్రజలకు అందిస్తున్నారని వాలంటీర్లు కొని యాడారు. అనంతరం ఉత్తమ వాలంటీర్లకు సేవామిత్రా, సేవావజ్రా, సేవారత్న, అవార్డులను ప్రదానం చేసి వారిని సత్కరించారు. ఇలాగే ప్రతి వాలంటీరు ప్రభుత్వ ఆశయాలను, ప్రభుత్వ ఆలోచనలను ప్రజల వద్దకు చేర్చి ఈ ప్రభుత్వాన్ని విజయపదంలో నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, సీనియర్ నాయకులు పొరుపి రెడ్డి అప్పలనాయుడు, బాయి అప్పారావు, బొడ్డు బుచ్చియ్య, మండల సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్, వైసీపీ సీనియర్ నాయకులు, ఎంపీడీవో త్రివిక్రమరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, పలు గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశానికి రాజీవ్ గాంధీ సేవలు అనంతం..

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆదివారం స్థానిక సంతకాల వంతెన వద్ద మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నగర పార్టీ అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన సేవలు అనేకం ఉన్నాయని ముఖ్యంగా భారతదేశానికి ఐటీని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందన్నారు అనేక పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు అనేక ఉద్యోగాలు కల్పించిన మహనీయుడని అన్నారు. దేశాన్ని అనేకరంగాల్లో ముందుకు నడిపించిన ఘనత ఆయనదే అన్నారు అటువంటి మహానుభావుడు కోసం ఈరోజు మాట్లాడే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యస్ శ్రీనివాసరావు, స్టేట్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ షరీఫ్, మండల అధ్యక్షులు నాయుడు, తెలుగు సూరిబాబు, గురువులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రావు డిసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ శ్రీనివాసరావ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థినికి ప్రతిభా అవార్డు

నియోజకవర్గస్థాయి నగదు పురస్కారానికి ఎంపికైన అనూష

విశాలాంధ్ర-వేపాడ: వేపాడ పంచాయతీ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఆర్.అనూషకు ప్రతిభా అవార్డు లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ యు.ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అనూష నియోజకవర్గస్థాయిలో నగదు పురస్కారానికి కూడా ఎంపికైందన్నారు. అదేవిధంగా 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఆర్. అనూష ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించి శృంగవరపు కోట నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ యూ.ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల మున్సిపాల్ తో పాటు సిబ్బందిని విద్యార్థిని తండ్రి రామారావు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఆరో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని అక్కవరం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆరవ తరగతి ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీలకు 75 రూపాయలు ఓబీసీలకు 150 రూపాయలు ఆన్లైన్లో రుసుము చెల్లించి ఈనెల 7వ తేదీ నుండి 25వ తేదీ లోగా వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కొరకు మే 22వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీలకు 150 రూపాయలు ఓబిసి వారికి 200 రూపాయలు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు పదవ తరగతిలో మార్కులు మెరిట్ ద్వారా రిజర్వేషన్స్ రూల్స్ ప్రకారం అడ్మిషన్లు జరుగునని ప్రిన్సిపాల్ సంధ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు మరింత సమాచారం కోసం 7032996542 సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య కోరారు.

27న మెగా రక్తదాన శిబిరం

కోలగట్ల జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి, విజయనగరం నియోజక వర్గ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినం సందర్భంగా ఈ నెల 27న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు ప్రకటించారు. ఆదివారం నగరంలోని ఉప సభాపతి కోలగట్ల నివాసం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి దృష్ట్యా రక్త కొరతను అధిగమించేందుకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఏటా మాదిరిగా ఈసారి కూడా వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. 28వ తేదీన దేవాలయాల్లో పూజలు, అన్నదానం, ఆసుపత్రి, ప్రేమ సమాజంల వద్ద రొట్టెల పంపిణీ తదితర వాటితో పాటు.. ప్రజల ఆకలిని తీర్చేందుకు ఆరో ఫుడ్ కోర్టును నగరంలోని కొత్తపేట వద్ద ప్రారంభించనున్నామని చెప్పారు. అదే రోజు ఉదయం అభిమానుల సమక్షంలో ఉప సభాపతి నివాసం వద్ద కేక్ కటింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. స్వామి అన్నయ్య పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, కార్యకర్తలెవరూ ఫ్లెక్సీలు, హోర్డింగులు కట్టవద్దని విజ్ఞప్తి చేశారు. పూర్తిగా సేవా కార్యక్రమాలే చేపడదామని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్చార్జిలు డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, ముద్దాడ మధు, కంటుభుక్త తవిటి రాజు, అల్లు చాణక్య, బాల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలో ఆదివారం డొంకిన వలస గ్రామ సమీపంలో ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యం తరలిస్తున్న జామి కృష్ణ మరియు జామి బంగారి నాయుడు, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను బాడంగి ఎస్ఐ ఆర్.జయంతి తమ సిబ్బందితో కలిసి పట్టుకొని వారివద్ద నుండి 48 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిద్దరినీ రిమాండ్ నిమిత్తం ఏజేఎఫ్సీ ఎమ్ కోర్ట్ కు బొబ్బిలి తరలించడం జరిగిందని బాడంగి ఎస్ఐ ఆర్ జయంతి విలేకరులతో తెలిపారు.

విద్యార్థులు ఉన్నతస్థాయి కి చేరుకోవాలి : భీశెట్టి బాబ్జి

పదో తరగతి ఉత్తీర్ణతకు విద్యార్థుల సత్కారసభ

విశాలాంధ్ర-జామి: ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి పాఠశాల కి ప్రథమ, ద్వితీయ శ్రేణి ల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత స్థాయి కి చేరుకోవాలని లోకసత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. ఆదివారం మండలంలోని అట్టాడ బి.ఎస్.ఆర్. ఆశ్రమంలో జరిగిన విద్యార్థుల సత్కారసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2023 సంవత్సరం జామి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి పాఠశాలకి ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకి జామి హైస్కూల్లో 1980 సంవత్సరం ఎస్.ఎస్.సి. చదివిన విద్యార్థుల మిత్రబృందం ఏర్పాటు చేసిన సభ విద్యార్థులకి మనోనిబ్బరం కలిగించేలా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు నిరంతరం కృషిచేసి గొప్ప మార్కులు సాధించడం అభినందనీయమని భీశెట్టి అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకి నాడు నేడు పేరుతో మంచి సౌకర్యాలు అందిస్తోందని దానిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు, మరో అతిథి ప్రముఖ వ్యాపార వేత్త సుదర్శన్ రాజు మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో మౌలిక సదుపాయాలు, రవాణా సదుపాయాలు అంతగా లేవని అయినా కష్టపడి చదువుకున్నామని, తమకు చదువు చెప్పిన గురువులు కూడా అదే విధమైన కృషితో విద్యను అందించారని అన్నారు. 1980 జామి హైస్కూల్ ఎస్.ఎస్. సి.మిత్ర బృందం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుమరాం హైస్కూల్, ప్రథమ, ద్వితీయ డి.దశరథ, పి.సౌమ్య కుమారి, కుమరాం కే.జి.బి.వి. ప్రథమ, ద్వితీయ జి.నీలిమ, జి.యమిని, అలమండ, బాలురు, ప్రథమ, ద్వితీయ, ఎస్.అస్మిత, పి.వాసంతి, బాలిక, స్కూల్, ప్రథమ, ద్వితీయ, బి.శ్రావణి, వై.సౌమ్య, విజనిగిరి, హైస్కూల్ ప్రథమ, ద్వితీయ, కె. మానస, టి.సాయి, జామి, హైస్కూల్ ప్రథమ, ద్వితీయ, ఆర్.తరుణ్ తేజా, ఎస్.సాధన, లోట్లపల్లి హైస్కూల్ ప్రథమ, ద్వితీయ ఎస్.పూజిత, ఎమ్.రోహిణిలను సన్మానించారు. కార్యక్రమంలో వి.వి.ఏ.నరసింగరావు, హెచ్. నారాయణరావు, పిన్నింటి కృష్ణ, చుక్క శ్రీనివాస్, అప్పలకృష్ణ, కర్ని అప్పారావు, బి.వెంకటరావు, పి.ఎల్.నారాయణ, రంభ సత్యం, పల్లిరాంబాబు, చిన్ని అప్పారావు, స్వామి, శంకరరావు, ఎన్.వి.ఎన్. బ్లడ్ బ్యాంక్ అధినేత తాడేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'వైయస్సార్ కంటి వెలుగు 'కి అనూహ్య స్పందన

ఓపి 152 ఆపరేషన్లకు 77 మంది ఎంపిక

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో వైయస్సార్ కంటి వెలుగు, శంకర్ ఫౌండేషన్ విశాఖ పట్నం వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 152 మంది రోగులు పాల్గొనగా అందులో 77 మందికి కంటి ఆపరేషన్కు ఎంపిక అయ్యారని డాక్టర్ ఎన్ అలేఖ్య తెలిపారు. అయితే క్యాంప్ కోఆర్డినేటర్ ఎం సాయికుమార్ రోగులకు అలాంటి అసౌకర్యాలు కలగకుండా తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, వరద నాగేశ్వరరావు రోగులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేశారు. త్రాగునీరు సౌకర్యం కల్పించారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి పేర్ల గోవిందరావు వాటర్ బాటిల్, బిస్కెట్లు ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యక్రమానికి వచ్చిన రోగులకు అన్ని సౌకర్యాలు ఆర్యవైశ్య సంఘమే భరించిందని నిర్వాహకులు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులకు రోగులందరూ కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

విశాలాంధ్ర-బొబ్బిలి: బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బొబ్బిలి పట్టణానికి చెందిన వ్యక్తి హెర్బర్ట్ డాక్టర్ సందులో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి మద్యాన్ని ఎం.బూర్జవలస బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తున్నారు. మద్యం అక్రమంగా తరలిస్తున్నట్లు మీడియాకు, సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలంకు తెలియడంతో నిఘా పెట్టి పాత చక్కెర పరిశ్రమ వద్ద అక్రమమద్యాన్ని పట్టుకుని పట్టణ సిఐ ఎం.నాగేశ్వరరావుకు సమాచారం ఇవ్వడంతో ఇద్దరు కానిస్టేబుల్స్ ను పంపించి అక్రమంగా తరలిస్తున్న 107 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులకు ప్రభుత్వ మద్యం దుకాణంలో పని చేసే ఉద్యోగులు, మరికొంతమంది వ్యాపారులు కుమ్మక్కై అధిక ధరలకు మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నట్లు చర్చ జరుగుతుంది. అక్రమ మద్యం తరలింపు, బెల్ట్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులను నివారించకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఎస్కోటలో రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పట్టణంలోని మహాత్మా గాంధీ పార్క్ ఆవరణలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడి బంగారునాయుడు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చీమల అచ్చిబాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయ కర్త నానాజీ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలను, సేవలను కొనియాడారు.

ప్రశాంతంగా పండగ జరుపుకోవాలి

ఎస్సై సురేంద్ర నాయుడు

విశాలాంధ్ర-రామభద్రపురం: కోట సిర్లం గ్రామంలో ఈనెల 22, 23, 24, తేదీలలో జరగనున్న గ్రామ దేవత పండుగను ప్రజలంతా ఐకమత్యంతో జరుపుకోవాలని ఇష్టానికి ఎస్ఐ సురేందర్ నాయుడు కోరారు. ఆదివారం గ్రామ పెద్దలతో రామాలయం వద్ద పండగ సందర్భంగా అవగాహన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరూ సోదరభావంతో పండగను జరుపుకోవాలని అన్నారు. అల్లర్లు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసరావు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నాడు నేడు పనులు తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/కురుపాం: జియ్యమ్మవలస మండలంలోని పెదబుడ్డిడి పాఠశాలలో జరుగుతున్న రెండోవిడత నాడు-నేడు పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం తనిఖీచేశారు. పెదబుడ్డిడి పాఠశాలలో రూ.65.15 లక్షలతో పనులు మంజూరు చేయగా వాటిలో రెండు అదనపు తరగతి గదులకు రూ.23.34 లక్షలు, నాడు నేడులో పదిఅంశాలను సమకూర్చుటకు రూ.41.81 లక్షలు ఉన్నాయన్నారు. పనుల నాణ్యతలో రాజీపడరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నాడు-నేడులో చేపట్టాల్సిన పది అంశాలను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు తరగతి గదుల పనులు నిర్దేశిత గడువులోగా పూర్తిచేసి అందించాలన్నారు. పనులు చక్కగా ఉండాలని, పాఠశాల ఆహ్లాదకర వాతావరణంలోకి మారాలని తద్వారా విద్యార్థులు ఆకర్షితులు కావాలని తెలిపారు.పనులు వేగవంతంగా పూర్తికావడానికి జిల్లా విద్యాశాఖాధికారి, ఏపిఎం, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అత్యదిక ప్రాధాన్యతనిచ్చి నాడు నేడు పనులు చేపట్టిందని, వాటిపై దృష్టి సారించాలన్నారు.

సకాలంలో పుస్తకాలు పంపిణీ చేయాలి

జిల్లాలో అన్ని పాఠశాలలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, జగనన్న కానుక కిట్లు పంపిణీ కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెదబుడ్డిడి పాఠశాలలో ఇప్పటికీ చేరిన పుస్తకాలు, జగనన్న కానుక కిట్లు జిల్లా కలెక్టర్ నిశితంగాపరిశీలించారు. ముందస్తు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పాఠశాలలు ప్రారంభం అయిన వెంటనే పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి,తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం ఎంఈఓకు మెమో జారీ చేసిన డిఈఓ ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు కు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమ్ కుమార్ మెమో జారీ చేశారు. ఆయన శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించగా మండలస్థాయిలో జగనన్న విద్యాదీవెనకిట్లు భద్రపరచే స్టాక్ రూం గదులకు కిటికీ తలుపులు లేకపోవడం, గదులు సక్రమంగా లేకపోవడం, తలుపులు తెరిచిఉంచడం వల్లనే మెమో జారీ చేసినట్లు ఈఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జెవికె కిట్లుకు ఏమైనా జరిగితే మండల విద్యాశాఖాధికారిదే బాధ్యతని ఉత్తర్వుల్లో తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల రాష్ట్రవిద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ మన్యం జిల్లాలో పర్యటనలో జెవికే లో పలు లోటుపాట్లు వెలుగులోకి రావడం, జిల్లా విద్యాశాఖాధికారి మరో ఆరుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు జరిగిన సంగతి తెలిసిందే. దీంతో ఈఏడాది అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమై అన్ని మండలాల్లో ఎం ఆర్ సి ప్రాంగణంలో కాకుండా ఏడుగదులు ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను స్టాక్ పాయింట్లుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గతంలోవలే కాకుండ ఒకేదపా విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, యూనిఫాం, షూలు తదితర జగనన్న విద్యా దీవెన కిట్లు పంపిణీ చేయదానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం జియ్యమ్మవలస మండలంలో జిల్లా కలెక్టరు, జిల్లా విద్యా శాఖాధికారులు కలిసి ఉన్నత పాఠశాలలోని ఉండే జే వి కె కిట్లను పరిశీలించారు. గతంలో ముందుగా నిర్ణయించిన మేరకు హాజరు ప్రకారం శతశాతం బయోమెట్రిక్ వేయించి 75శాతం మెటీరియల్ మాత్రమే అందజేసిన సంద ర్భాలు అన్ని మండలాల్లో ఉన్నాయి. ఇదిగో అదిగో ఇస్తామని చెప్పిన ఉపాధ్యాయ సిబ్బంది చివరివరకు మిగిలిన విద్యార్థులకు అందజేయలేదు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ పర్యటనలో చాలా విషయాలు వెలుగులోకి రావడంతో ఈఏడాది దీనిపై అటుఅధికార యంత్రాంగం, ఇటు ఉపాధ్యాయ సంఘాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జేవికె కిట్లు పూర్తిగా ఇచ్చాక బయోమెట్రిక్ వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుస్తుంది. ఏది ఏమైనా జూన్లో ప్రారంభం కానున్న పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ జగనన్న విద్యాదీవెన కిట్లు అందించే చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎండ తీవ్రతను బట్టి ఒక్క పూట ఉపాధి పనులు కల్పించాలి : సీపీఐ, బీకేఎంయు

విశాలాంధ్ర-బెలగాం : ఎండ తీవ్రతను బట్టి ఒక పూట పనులు చేయించాలని జిల్లా అధికారులను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటజీవన్న, వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సిపిఐ, బికెఎంయు జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో అనేక చెరువు పనుల్లో పర్యటించి ఉపాధి కూలీలతో చర్చించడం జరిగిందని, వాతావరణ వేడి వలన ఉపాధి కూలీలు రెండు పూటలూ పనికి వెళ్లడమే కష్టంగా మారిన పరిస్థితి, వేడి గాలులు వలన పని ప్రదేశంలో పనిచేయడం కూడా చాలా కష్టంగా మారుతుందని, దీనివలన ఉపాధి కూలీలకు వచ్చిన దినసరి వేతనం కూడా బాగా తగ్గుతుండడం జరుగుతుందన్నారు. అలవెన్సులు, మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, టెంట్లు ఎక్కడా కానరావడం లేదని, ఉపాధి కూలీలు పనిచేసే చెరువు దగ్గరికి రానుపోనూ ఉపాధి కూలీలను తీసుకుపోవడానికి అధికారులు ఎటువంటి వాహనాలు సమకూర్చడం లేదని, ఇటీవల కాస్తున్న ఎండల తీవ్రతను బట్టి అనేకమంది ఉపాధి కూలీలు వడదెబ్బకు గురై ఇప్పటికే మంచాన పడి మూలుగుతుండడం చూస్తున్నామని, ఉపాధి పనులకు బిల్లులు వారం వారం సకాలంలో అందకపోవడంతో ఉపాధి కూలీలు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండటం జిల్లాలో సర్వసాధారణంగా మారిందన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు పరిస్థితిని గమనించి ఎండ తీవ్రతను పరిగణనలోకి తీసుకొని ఉపాధి పనులను ఒక పూట నిర్వహించి వ్యవసాయ కూలీలను వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోగలరని సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మన్యం జిల్లా అరసం కార్యనిర్వాహక సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కార్యనిర్వాహక సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఆదివారం నిర్వహించారు. జిల్లా అరసం అధ్యక్షుడిగా చింతా అప్పలనాయుడు, ఉపాధ్యక్షునిగా పల్ల రోహిణి కుమార్, ప్రధాన కార్యదర్శిగా పాలకొల్లు రామలింగస్వామి, కోశాధికారిగా పిల్లా లక్ష్మణరావులను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా అధికారి రవికుమార్, ఆగూరు రామారావు, గొట్టాపు తిరుపతిరావు, మర్రావు రామారావు, పల్ల మోహనరావు, ఊల్ల రాము, సారిపల్లి నాగరాజు, తోటపల్లి శేఖర్ లను ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం నేతలు మాట్లాడుతూ అంతా కలిసికట్టుగా ఉండి మన్యం జిల్లాలో అరసం ద్వారా సాహిత్యాన్ని

ఎన్ఆర్ఐ ఆసుపత్రి సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు



విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: ఎన్ఆర్ఐ ఆసుపత్రి సేవలు మరువలేనివని స్థానిక శాసన సభ్యులు అలజంగి జోగారావు అన్నారు. ఆదివారం పట్టణ కళింగ వైశ్య సంఘం ఉపాధ్యక్షులు బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం ప్రాంతంలో ఇటువంటి గొప్ప ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన మిత్రులు బాలమురళికృష్ణ కు కౌన్సిలర్ కళ్యాణి కి అభినందించారు. ఇంతటి మెగా వైద్య శిబిరానికి ముందుకు వచ్చి సహకరించిన క్యూన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి సిబ్బందికి కూడా తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే తెలుపుతూ ఎంతోమంది పేద ప్రజలకు ఈ వైద్య శిబిరం ద్వారా ఉచిత పరీక్షలతో పాటు మందులను సైతం పొందగలుగుతారని తెలిపారు. ఎన్ఆర్ఐ ఆసుపత్రి ప్రతినిధి అయిన మిత్రుడు గతంలో కరోనా సమయములో పార్వతీపురం ప్రాంత వాసులకు ఎంతో సహయ సహకారాలు అందించడం జరిగిందని ఎటువంటి ఎమర్జెన్సీ పరిస్థితి వచ్చిన తాను అండగా ఉన్నామని భరోసానిచ్చే ఎంతో మందిని తన ఎన్నారై ఆస్పత్రి ద్వారా ఆదుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం పెద్దలు, సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, కౌన్సిలర్ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఆర్ఐ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అరసం కోరుతుంది... ప్రగతిశీల సమాజమే ...

విశాలాంధ్ర - బెలగాం : ప్రగతిశీల సమాజం కోసం ప్రజలపక్షాన అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అక్షరసేద్యం చేస్తున్నదని కవులు, వక్తలు కొనియాడారు. ఆది వారం స్థానిక రైతు బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అభ్యుదయ రచయితల సంఘం అరసం ఆవిర్భావ సభను గంటేడ గౌరినాయుడు, రాష్ట్ర ఉమ్మడి జిల్లా పరిశీలకుల అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా చింతా అప్పలనాయుడు ప్రధాన కార్యదర్శిగా పాలకొల్లు రామలింగస్వామి ఏడుగురు సభ్యులతో జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ప్రారంభ సమావేశంలో విజయనగరం జిల్లా శాఖ అరసం కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిపురం జగదీష్, పద్య పరిమళాలు పద్య కవిత్వం కవి జాగాన సింహాచలం, రిటైర్డ్ తెలుగు లెక్చరర్, ప్రముఖ కవి, కథకులు గంటేడ గౌరునాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రముఖ చిత్రకారులు, సినీకవి తుంబలి శివాజీ పుస్తక పరిచయం చేశారు. ఈ ప్రాంత కవులు, కళాకారులు పాల్గొని అభ్యుదయ రక్షణ సంఘాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. సాహిత్య ప్రియులు ప్రజా ఉద్యమకారులు తోట జీవన్న, గరుగుబిల్లి సూరయ్య, పువ్వుల ప్రసాద్ పాల్గొన్నారు. వందన సమర్పణ చేసి సమావేశాన్ని ముగించారు.

చంద్రబాబు దిష్టి బొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోండి..

విశాలాంధ్ర-కురుపాం: ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు నాయిడు దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీనాయకులు కురుపాం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పేదలకు సౌకర్యవంతమైన ఇళ్ళు నిర్మాణం నకు సెంటు భూమి ఏవిధంగా సరిపోతుందని అన్నారు...ఈ కార్యక్రమంలో ద్వారపూరెడ్డి సత్యన్నారాయణ, ఆశావాహులు బిడ్డిక పద్మావతి, పువ్వాలా లావణ్య, చందక రామక్రిష్ణ, రమణమూర్తి, బంది రాజు, యంపిటిసి సునీత, కొండలరావు, సీతారాం, రామారావు, మిమ్మరావ్, విజయ్, నిక్కల శ్రీహరి మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ కాలేజ్ లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలంలోని పురోహితుని వలసలో ఉన్న మోడల్ కాలేజ్ లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో చేరేందుకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ అంజలీదేవి ఆదివారం ఉదయం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన వారు మోడల్ కాలేజీలో చేరేందుకు ఈనెల 22నుండి జూన్ 7 తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మోడల్ కాలేజ్ లో ఎంపీసీ, బైపీసీ, సీఇసీ గ్రూపులను నిర్వహిస్తున్నామన్నారు.ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందన్నారు. ఇది ఇలా ఉండగా దరఖాస్తు చేయటానికి ముందుగా తగిన సమాచారం కోసం వెబ్సైట్ ను ఆశ్రయించాలని, అందులో ఉన్న సమాచారం మేరకు తమ అర్హతను గుర్తించి నెట్ బ్యాంకింగ్ విధానం ద్వారా దరఖాస్తు రుసుమును చెల్లించాలని, దానితో ప్రతి ఒక్కరికి ప్రత్యేక జనరల్ నెంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు. తదుపరి సదరు నెంబర్ ఆధారంగా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు ఓసి, బిసి, ఇడబ్ల్యూఎస్ విద్యార్థులు రెండు వందలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 150రూపాయల చొప్పున ఫీజు చెల్లించాలన్నారు. తదుపరి తాము చెల్లించిన ఫీజు రశీదు, దరఖాస్తుతో పాటు విద్యార్థి తన పదవ తరగతి సర్టిఫికేట్, విద్యార్థి ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్సులను రెండు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫొటోలను తమ కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని అంతా వినియోగించుకోవాలన్నారు.

ఓటుతో బుద్ధి చెబుదాం

విశాలాంధ్ర-సీతంపేట: రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని టిడిపి నాయకులు పడాల భూదేవి ఉద్ఘాటించారు. ఆదివారం శిలగాం పంచాయతీ బెర్తుపురం లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ముందుగా బాదుడే బాదుడు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలిపారు. అనంతరం భూదేవి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సమస్యలు పరిష్కరించలేని వైసిపి ప్రభుత్వం పేదలపై బాదుడు కార్యక్రమానికి తలపెట్టి ందని విమర్శించారు. ధరల పెరుగుదల, చార్జిల పెంపు వంటి వాటితో పేదల నడ్డి విరుస్తున్న వైసిపి ని ఓటుతో బుద్ధి చెప్పాలని హితవు పలికారు. అనంతరం గ్రామ వీదుల్లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ విధానాలు, సమస్యలు పై నినాదాలు చేశారు. కార్యక్రమంలో భామిని మండలం టిడిపి నాయకులు కొత్తకోట గోవిందరావు ,శిలగాం శిమ్మయ్య, వార్డుమెంబర్ బాపయ్య,మొఖలింగం, సుబ్బారావు, రమేష్, రాజేష్, సింహాచలం, భారతి,చిన్నమ్మి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జోగారావును అరెస్టు చేయాలి: టీడీపీ

విశాలాంధ్ర-పార్వతీపురం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దహనంచేసిన ఎమ్మెల్యే జోగారావును అరెస్టు చేయాలని కోరుతూ టీడీపీ నాయకులు పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.ఆదివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంనుంచి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా బయలుదేరి నినాదాలు చేస్తూ పోలీస్ స్టేషనుకు నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు వెళ్లి పిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆద్వర్యంలో తరలి వెళ్ళారు.జగనన్న ఇళ్లస్థలాలపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విమర్శనాత్మక విమర్శ చేసినప్పటికీ ఎమ్మెల్యే జోగారావు అతని అనుచరులు శనివారం నరిసిపురంలో జగనన్న కాలనీవద్ద చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధంచేయడం ఎంతవరకు సమంజనమని ప్రశ్నించారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడంపట్ల టిడిపి ఖండిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం పట్టణ, మండలఅధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహనరావు, కొల్లి తిరుపతిరావు,పార్టీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డిశ్రీనివాసరావు, గర్భాపు ఉదయభాను, కోలాబాబు,బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, బుడితి శ్రీరాములు, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కృత్యాలను ప్రతిరోజు చేయాలి

హెచ్ఎం జెసి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : చదవటం మాకిష్టం సమ్మర్ క్యాంపెన్ లో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న కృత్యాలను ప్రతిరోజు చదివి నోట్ బుక్‌లో రాయాలని నారాయణప్పవలస పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె సి రాజు విద్యార్థులకు సూచించారు. చదవటం మాకిష్టం కార్యక్రమం 21 వరోజుల విద్యార్థుల ప్రగతిని వారి ఇండ్లకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు తెలుగు, ఇంగ్లీష్, కథలను గణిత సమస్యలను, విద్యార్థులు వేసిన చిత్ర లేఖనాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తెలుగు ఇంగ్లీష్ కథలను అర్థవంతంగా చదివి వాటిని సొంతంగా రాయాలని సూచించారు. వేసవి సెలవులను వృధా చేయకుండా చదవటం మాకిష్టం కృత్యాలు చేయటం ద్వారా విద్యార్థులు పఠన సామర్థ్యాన్ని పెంపొందిం చుకోవచ్చని తెలియ చేశారు.

జెవికె స్టాక్ పాయింట్,కెజిబివి సందర్శించిన డిఈఓ

విశాలాంధ్ర -కురుపాం: ఆదివారం కురుపాం మండలం లోని జగనన్న విద్యాకా నుక మండల స్టాక్ పాయింట్ ను సందర్శించారు. జెవికె కి సంబంధించి ఇంతవరకు మండల పాయింట్ కి 32,512 పాఠ్యపుస్తకాలు మరియు బాలికల యూనిఫామ్ వచ్చాయని మండల విద్యాశాఖాధికారి నిమ్మక సత్యన్నారాయణ తెలియజేసారు. అనంతరం స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థిని లకు ప్రత్యేక తరగతులు నిర్వహణ ను పరిశీలించి విద్యార్థిని లతో మాట్లాడి అందరూ చక్కగా చదివి సప్లమెంట్రీ పరీక్షలలో ఉత్తీర్ణులవ్వాలని సూచించారు.. మరియు విద్యార్థినిలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు ,కెజిబివి ప్రిన్సిపాల్ ఐ.కిరణ్ కుమారి ,సిఆర్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర-బొబ్బిలి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం జరిగింది, రాజీవ్‌గాంధీ భారత దేశానికి చేసిన సేవలు అనేకం ఉన్నాయి భారతదేశానికి ఐటీని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కుతుంది అనేక పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు అనేక ఉద్యోగాలు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారికే దక్కుతుంది వారి ప్రాణాలు ధనాన్ని త్యాగాన్ని చేసి దేశాన్ని అనేక రంగాల్లో ముందుకు నడిపించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుంది మరి రాజీవ్ గాంధీ గురించి చెప్పాలంటే అనేకం ఉన్నాయి మరి ఈరోజు ఇటువంటి మహానుభావుడు గురించి మాట్లాడే అవకాశం కలిగినందుకు ఒక రకంగా మాకు సంతోషంగా ఉన్న భారతదేశానికి వారు లేని లోటు తీర్చలేము ఈ కార్యక్రమంలో మువ్వల శ్రీనివాసరావు పీసీసీ మెంబర్ మరియు పట్టణ అధ్యక్షులు, బొబ్బిలి యువజన నాయకులు మండపాక శ్రీనివాసరావు, బాడంగి మండలం అధ్యక్షులు రాజాన అప్పలనాయుడు, కార్యకర్తలు ప్రజల శ్రీనివాసరావు, మరియు జగదీశ్వర్ రావు పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి బ్రాహ్మణులు

ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమాజానికి బ్రాహ్మణులు దిక్సూచి వంటి వారిని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఆరోగ్య గాయత్రి ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక రాజీవ్ నగర్ కాలనీ వద్దనున్న గాయత్రి భవన్ లో ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారికి సాయం చేసే మంచి గుణం బ్రాహ్మణులకు ఎప్పుడూ ఉంటుందన్నారు. తన వృత్తి రాజకీయాలు అయినా, సమాజ సేవ అంటేనే ఇష్టమని, అందుకే మొదటి నుంచి ప్రజాసేవకే అంకిత మయ్యానని గుర్తు చేశారు. పేదవారిని ఆదుకునేందుకు బ్రాహ్మణ సమాఖ్య సభ్యు లంతా వైద్యం, విద్య వంటి వాటికి సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. మీలో ఒకడిగా తానూ ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. కొన్ని రుగ్మతల విషయంలో ఆరోగ్యశ్రీకి అవకాశం ఉండదని, అటువంటి కేసుల విషయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వచ్చేలా తనవంతుగా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అవినీతి, లంచగొండితనం లేని పాలన అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అనంతరం బ్రాహ్మణ సమాఖ్య నిర్వహిస్తున్న ఆరోగ్య గాయత్రి ఉచిత వైద్యశాలకు ఆర్థిక తోడ్పాటు కోసం తన వంతు సహాయంగా రూ.10 వేల విరాళాన్ని ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు శ్రీకాంత్, రమణమూర్తి, వెంకటరావు, అచ్యుతరామయ్య, బాపూజీ, రాంజీ, సూర్యలక్ష్మి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ప్రచారం కోసమే అశోక్ చీప్ ట్రిక్స్

మహనీయుల విగ్రహాలతో రాజకీయమా?

ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రచారం కోసమే తెలుగుదేశం పార్టీ నాయకుడు అశోక్ గజపతి రాజు చీప్ ట్రిక్స్ ఉపయోగి స్తున్నారని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి విమర్శించారు. పూలే విగ్రహం వద్ద కావాలని తాము తాళం వేసినట్లు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని రాజీవ్ నగర్ కాలనీ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆ మహానుభావుడు విగ్రహానికి పూల మాల వేసేందుకు అశోక్ గజపతిరాజు తదితరులు వెళ్తూ.. మార్గమధ్యంలో కలెక్టరేట్ సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి దండ వేసేందుకు ఆగారని.. అక్కడ ప్రహరీకి తాళం వేసి ఉండటంతో గేటుకు దండ తగిలించి ఆయన వెళ్లిపోయినట్లు తాను పత్రికల్లో చదివానన్నారు. ఈ విషయాన్ని కేవలం రాద్ధాంతం చేయాలన్న ఉద్దేశంతోనే తామేదో కావాలని మహనీయుల విగ్రహాలకు దండ కూడా వెయ్యనీయకుండా అడ్డుకుంటున్నట్లు దుష్ప్రచారానికి తెగబడ్డారని కోలగట్ల అన్నారు. అశోక్ నైజం ఏమిటో అందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు.

గతంలో అమ్మవారి పండగ సమయాన.. దర్శనానికి వారికి అవకాశం కల్పించలేదని ఆరోపిస్తూ పోలీస్ బీట్ వద్ద కూర్చున్న విషయం.. జిల్లా పరిషత్ సమావేశాలు సందర్భంగా ఏసీ గదులన్న కారణంగా తలుపులు మూస్తే, కేవలం ఆయన వస్తున్నారన్న అక్కసుతోనే మూసివేశామని రాద్ధాంతం చేయడం అందరికీ గుర్తుందన్నారు. నిజంగా పూలే విగ్రహానికి దండ వేయాలని అనుకున్నప్పుడు కనీసం ముందు రోజైనా అధికారులకు సమాచారం ఇస్తే వారే తాళం తీయించి ఉంచేవారని చెప్పారు. ఇటీవల ఆ విగ్రహం ఆధునికీకరణ చేపట్టి, వాటర్ ఫౌంటైన్ వంటివి ఏర్పాటు చేసి, స్వీయ చిత్రాలు తీసుకు నేందుకు వీలుగా నిర్దిష్ట సమయాల్లో తెరిచి ఉంచుతున్నామని వివరించారు. కేవలం సుందరీకరణ పనులు పాడవ్వకూడదన్న ఉద్దేశంతోనే కొంత సమయం తాళం వేస్తున్నామని తెలిపారు. ఈ విష యాన్ని రాజకీయంగా వాడుకోవాలని అను కోవడం సిగ్గుచేటు అన్నారు. మహనీయులు పట్ల టీడీపీ వారి కంటే తమకే గౌరవం ఎక్కువగా ఉందని, అందుకే నగరంలోని పలు కూడళ్ల వద్ద వారి విగ్రహాలు నెలకొల్పుతున్నామని గుర్తు చేశారు.

మద్యం దుకాణం తొలగించిన విషయం తెలియదా?

ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద దండి మార్చ్ విగ్రహాలను ప్రారంభించినప్పుడే సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని వేరే చోటకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించానని కోలగట్ల తెలిపారు. ఇప్పటికే అక్కడ మద్యం దుకాణాన్ని తరలించారని ఈ విషయం కూడా అశోక్ వంటి వారికి తెలియకపోవడం అన్నారు. వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని.. ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అశోక్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన ఒక్కరే సమాజానికి మార్గదర్శకులు కాదని.. ఆయన ఒక్కరే నిజాయితీ పరులు కాదని.. తామూ నిజాయితీగానే సేవ చేస్తున్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఎవరి హయాంలో నియోజకవర్గ అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలుసని కోలగట్ల స్పష్టం చేశారు.

వెంకటపురం గ్రామాన్ని సందర్శించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- సీతానగరం: మండలంలోని వెంకటపురం (కామన్న దొరవలస) గ్రామాన్ని టీడీపి నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆద్వర్యంలో టీడీపీ నాయకులు సందర్శించారు.గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జూన్ 1నుండి టీడీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంకటపురంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామములో సమస్యలు పరిష్కారానికి టీడీపీ తరుపున నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంతవరకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించినట్లు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ విజయం కోసం ప్రతీఒక్కరూకష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపి అధ్యక్ష,కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాలనాయుడు, సాలా హరి గోపాల్, బుడితి శ్రీనివాసరావు, ఉడమలసూర్యనారాయణ, జొన్నాడ గరికయ్య , బోనుదేవీచంద్రమౌళి, వాకాడ పారినాయుడు, దాసరి సింహాచలం, బుడితి గోపాలకృష్ణ, మజ్జి పరుశురాం, బుడితి జగన్నాథస్వామినాయుడు, బురిడి అప్పలనాయుడు, ఎం మన్మథరావు, దాసరి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నేడు నిడగల్లులో వాలంటీర్లకు వందన కార్యక్రమానికి అంతా హాజరుకావాలి

వైసీపీ మండలపార్టీ అధ్యక్షుడు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని నిడగల్లు గ్రామసచివాలయంలో సోమవారం వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అలజింగి. జోగారావు ఆధ్వర్యంలో జరుగుతుందని, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు,కన్వీనర్లు, గృహ సారథులు పెద్దఎత్తున హాజరు కావాలని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు కోరారు.నిడగల్లు, సూరమ్మపేట, గుచ్చిమి, వెంకటపురం, పెదంకలం, బూర్జ, లక్ష్మీపురం సచివాలయంల పరిధిలోని 11గ్రామ పంచాయతీలకు చెందిన వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర క్రింద ఘనంగా సత్కారం చేయడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు,నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈనెల 25న లచ్చయ్యపేటలో, 29న చినభోగిలి గ్రామ సచివాలయంలలోమిగిలిన గ్రామాలకు చెందిన వాలంటీర్లకు సత్కార కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం బూర్జ గ్రామంలో రెండోపూట గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో కూడా మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

వందన కార్యక్రమం విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం:నిడగల్లు గ్రామసచివాలయంలో సోమవారం నిర్వహించే వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ ఆరుద్రమ్మ, ఎంపీటీసీ సూర్యనారాయణ కన్వీనర్లు గాజాపు శ్రీనివాసరావు, పరువాడ తిరుపతిరావు, సెక్రటరీ తిరుపతిరావులు కోరారు. ఎమ్మెల్యే అలజింగి. జోగారావు ముఖ్య అతిథిగా జరిగే కార్యక్రమంకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండల ప్రజాప్రతినిదులు,అధికారులు,నాయకులు విచ్చేసి హాజరు కావాలని కోరారు.నిడగల్లు, సూరమ్మపేట, గుచ్చిమి, వెంకటపురం, పెదంకలం, బూర్జ, లక్ష్మీపురం సచివాలయంల పరిధిలోని 11గ్రామ పంచాయతీలకు చెందిన వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర సత్కారం చేయడం జరుగుతుందన్నారు. 11గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, సచివాలయంసిబ్బంది, వాలంటీర్లు, నాయకులూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

పట్టణ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణ ప్రాంతీయ కార్యాలయం 5, 6, 7, 8, 9 వార్డులు గల కార్యాలయంను ఆదివారం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సొండి సంజీవి మాస్టారు, పట్టణ ప్రెసిడెంట్ అల్లూరి పేర్రాజు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు వళ్లెం కనకారావు, జిల్లా ఉపాధ్యక్షులు రాంజీ పాత్రో, జిల్లా యువ మోర్చా నాయకులు కె.ఎం దిల్లేశ్వరరావు, పట్టణ యువజన ప్రెసిడెంట్ పాత రవి, పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తారెత్తిస్తున్న ఎండలు

ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే భయపడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-వంగర : ఉదయం 8 గంటలు దాటకముందే సూర్యుడు భగ,భాగలకు ప్రజలు బెంబేలెత్తుకు పోతున్నారు. శరీరమంతా చెమటలు పట్టిస్తున్నాడు. మధ్యాహ్నం నడినెత్తి మీదకు వచ్చేసరికి జనానికి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. సాయంత్రం ఆరు వరకు భానుడి భగభగల నుంచి జనానికి ఉపశమనం లభించడంలేదు. రాత్రివేళల్లోనూ వేడి గాలులతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వేసవి ప్రారంభానికి ముందే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో సూర్యుడి ప్రతాపం ఏ రేంజ్‌లో ఉంటుందోనని జనం భయపడు తున్నారు. 10 రోజులుగా భానుడు ఉగ్రరూపం చూపు తుండటంతో ఎండలు మండిపోతున్నాయి. బుధ, గురు, ఈ సీజన్‌లోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదౌతుండటంతో ప్రజలు భానుడు ప్రతాపానికి భరించలేక,వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పతున్నారు. 42, ఆపై అధిక డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు కావటం, రాత్రి ఉష్ణోగ్రతలు కూడా జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇంట్లో ఉక్కపోత, బయట దారుణమైన ఎండలకు ప్రజలు,ప్రయాణీకులు తడిసి పోయితీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ తారెత్తిస్తున్న ఎండలకు వడగాడ్పులతో ప్రజలు బెంబేలెత్తుకు పోతూ ఏం అవుతమో నన్న బాయానక వాతావరణంలో రైతులు,కూలీలు పంటపొలాలకు వెళ్లిఎన్నో వ్యయ ప్రయాసలు గురౌతున్నారు. ఉదయం 11 గంటలు దాటితే రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇప్పుడే ఇదిలా ఉంటే రోహిణి కార్తెలు ప్రారంభం కానుండడంతో ఎండలు ఇంకెలా ఉంటాయోనని ఆందోళన నెలకుంది. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఇంట్లో ఉంటే ఉక్కపోత, వీధిలోకి వెళితే ఎండవాతతో ప్రత్యక్ష నరకాన్నే చూస్తు న్నారు. అత్యవసర పనులతో రోడ్లపైకి వచ్చిన వారు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. పట్టణవాసుల్లో మహిళలు చున్నీలు, చీరచెంగులు తలపై కప్పుకోగా కొందరు గొడుగులు చేతబట్టారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించారు. ఎండ వేడి మి అధికం కావడంతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరౌతున్నారు. చలివేంద్రాలు, మజ్జిక కేంద్రాల వద్ద వాహనచోదకులు బారులు తీరుతున్నారు. శీతల పానీయాలు వ్యాపారం జోరుగా సాగుతోంది. ఉష్ణోగ్రతలు తగ్గలేదు. ఉదయం నుంచే ఎండ వేడితో పాటు గాల్పులు వీయడంతో ప్రజలు అల్లడిపోతున్నారు. 11గంటల తరువాత ఇంట్లోంచి బయటకొచ్చేందుకు సాహసించలేదు. రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఎండ తీవ్రత తెలిపేలా మేఘాలు అలుముకున్నాయి.

కళింగ వైశ్య సంఘం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో స్థానిక వైసిపి కౌన్సిలర్ వారణాసి కల్యాణి, మన్యం జిల్లా కళింగ వైశ్య సంఘం ఉపాధ్యక్షులు గెంబలి బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం క్వీన్స్ ఎన్నారై ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో వందలాది మంది ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలను చేసుకోగా ఈ శిబిరంలో ఎమ్మెల్యే జోగారావు సైతం స్వయానా తనకు వైద్య పరీక్షలు చేసుకొని డాక్టర్ చే తనిఖీ సహితం చేయించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ మన పార్వతీపురం ప్రాంతంలో ఇటువంటి గొప్ప ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు కి ముందుకు వచ్చిన మిత్రులు బాలమురళికృష్ణ, అతని సతీమణి కౌన్సిలర్ కళ్యాణి దంపతులను అభినందిస్తున్నానని తెలుపుతూ ఇంతటి మెగా వైద్య శిబిరానికి ముందుకు వచ్చి సహకరించిన క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి సిబ్బందికి కూడా తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం పెద్దలు, సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, కౌన్సిలర్ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్వీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ అధికారా.. కాపు సామాజిక వర్గ ద్వేషా?

- ఎస్సై తీరుపై భగ్గుమన్న తూర్పుకాపులు
- రాజకీయాలకతీతంగా ఏకమై ఆందోళన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఒక బాధ్యత గల పోలీస్ అధికారి అయి ఉండి, సామాజిక వర్గాలను కించపరిచేలా మాట్లాడటం ఎంతవరకూ సబబు కాదని.. అటువంటి వ్యక్తులు సమాజానికి ఏం న్యాయం చేస్తారని తూర్పు కాపు సామాజిక వర్గ నాయకులు ప్రశ్నించారు. తక్షణమే అతనిని విధుల నుంచి తొలగించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదించారు. తూర్పు కాపులను కించపరిచే విధంగా వ్యవహరించిన డిటిసి ఎస్ఐ ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ... ఆ సామాజిక వర్గ నాయకులు రాజకీయాలకు అతీతంగా తరలివచ్చి ఆదివారం విజయనగరంలో నిరసన చేపట్టారు. ముందుగా కలెక్టరేట్ సమీపంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సంగంరెడ్డి బంగారు నాయుడు, నడిపేన శ్రీనివాసరావు, పాలవలస యశస్వి, రొంగలి రామారావు తదితరులు మాట్లాడుతూ... ఒక కేసు విషయంలో సంబంధం లేకపోయినా డిటిసి ఎస్ఐ ప్రకాష్ కాపు వర్గీయులపై దుర్భాషలు ఆడడమే కాక, తీవ్ర పదజాలంతో దూషించడాన్ని గర్హిస్తున్నామని అన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన ఒక ఎస్సై ఇలా నానా దుర్భాషలు మాట్లాడడం సమాజానికి తలవంపులన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తక్షణమే అతనిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఎస్పీ దీపికా పాటిల్ డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ కు ఆదేశించారని, స్పష్టమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో సదరు ఎస్సైపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బాధ్యతగల ఉద్యోగి అయి ఉండి, బాధ్యతా రాహిత్యంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఇదే పునరావృతమైతే తమ సంఘం బలమేమిటో నిరూపిస్తామని హెచ్చరించారు. తమ డిమాండ్ పరిష్కారం కానట్లయితే సంఘం తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో తూర్పు కాపులు అధికంగా ఉన్నారని, అంతా శాంతి కాముఖంగానే వ్యవహరిస్తారన్న విషయం గ్రహించాలన్నారు. ఎక్కడా ఎటువంటి దుర్భాషలు గానీ, దురుసు ప్రవర్తన గానీ కాపు కులస్తులలో ఉండదన్న విషయాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం పెద్దలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-బెలగాం: అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వోత్తుల స్మారక దినోత్సవం సందర్భంగా 1983 సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి ఎయిడ్స్ తో మరణించిన వారికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాలకు సమాజం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ వెలిగించిన కొవ్వొత్తులతో ఆదివారం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి నుండి ఎన్జీఓ కార్యాలయం వరకు పార్వతీపురం మన్యం జిల్లా అడిషనల్ డిఎం %అ% హెచ్ఓ డా. శ్యామ్ ఆధ్వర్యంలో మౌనంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డా. శ్యామ్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా (పూర్వం)లో అత్యధికంగా 2009-10 సంవత్సరంలో 1818 (4.65%) హెచ్ఐవి సోకినవారిని గుర్తించడమయిందని ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లా ఆ స్థితి నుండి 2021-22 సంవత్సరంలో 83 (0.70%) గుర్తించగా ప్రస్తుత 2022-23 సంవత్సరంలో 78 (0.40%) హెచ్ఐవి సోకినవారిని, గర్భిణీ స్త్రీలలో 2009-10 సంవత్సరంలో 149 (0.37%) ఆ స్థితి నుండి 2021-22 సంవత్సరంలో 3 (0.02%) గుర్తించగా ప్రస్తుత 2022-23 సంవత్సరంలో 6 (0.03%) గుర్తించుట ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి జిల్లాలో తగ్గుముఖం పడుతుందనేది నిదర్శనమన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3564 మంది హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను జీవిత కాలం ఉచిత ఎ.ఆర్.టి. మందులు కొరకు ఎ.ఆర్.టి కేంద్రంలో నమోదు చేయగా ప్రస్తుతం 1493 హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు మందులు వాడుతూ జీవిస్తున్నారన్నారు. జిల్లాలో 1 ఎ.ఆర్.టి సెంటర్, 3 అనుభంద ఎ.ఆర్.టి. సెంటర్లు సేవలు అందిస్తున్నాయని, ప్రభుత్వం హెచ్ఐవితో జీవిస్తున్న ఎ.ఆర్.టి మందులు వాడుతున్న వారికి రూ.2250/-లు వారి బ్యాంకు ఖాతాలకి 212 మందికి అందుతుందని, ఇప్పటివరకు 985 మంది హెచ్ఐవి/ఎయిడ్స్ సోకి వివిధ కారణాల వలన మరణించారని, జిల్లాలో 2 సుఖ వ్యాధి చికిత్సా కేంద్రాల ద్వారా 2022-23 సంవత్సరంలో 3531 మందిని తనిఖీ చేయగా 2496 మందిలో సుఖ వ్యాధులు గుర్తించి వారికి చికిత్స అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై యువతలో అవగాహన కల్పించుట కొరకు కళాశాలల్లో రెడ్ రిబ్బను క్లబ్ లు ప్రారంభించడమైందని, నిరక్షరాస్యత గల యువత కొరకు నెహ్రూ యువ కేంద్ర ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి సూపర్వైజర్ సాక్షి గోపాలరావు, ఎ.ఆర్.టి మెడికల్ ఆఫీసర్ డా. జగదీష్, ఐసిటిసి కౌన్సిలర్ ఎం. కృష్ణమూర్తి, ఎస్.టి.ఐ కౌన్సిలర్ యు. రామారావు, ఎ.ఆర్.టి కౌన్సిలర్ జి. శారద, పిపిటిసిటి కౌన్సిలర్ బి. శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్లు బి. శ్రీనివాసరావు, ప్రవీణ్, ఎన్జీవోలు, వైడివోలు, ఎహెచ్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

23న వాహనాలు వేలం

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: నాటు సారా రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను ఈనెల 23వ తేదీన పార్వతీపురం పట్టణ పోలీసు స్టేషన్ లో 12 ద్విచక్ర వాహనాలు, ఒక టీవీఎస్ ఎక్సెల్ మోపేడ్ వాహనాలను ఏఎస్పీ సునీల్ షరాన్, ఎక్సైజ్ సూపరిండెంట్, పట్టణ సీఐ కృష్ణారావు ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుందని పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ తెలిపారు. కావున ఉత్సాహ వంతులు 23వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీసు స్టేషను కు వచ్చి వేలం లో పాల్గొని, వాహనానికి నిర్ణయించిన ధరకు తక్కువ కాకుండా నిబంధనల ప్రకారం వేలం లో పాల్గొనీ, వాహనాలను కొనుగోలు చేసుకోవాలని కోరారు.

నేడు నిడగల్లులో వాలంటీర్లకు వందనం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని నిడగల్లు గ్రామసచివాలయంలో సోమవారం వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అలజింగి. జోగారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. నిడగల్లు, సూరమ్మపేట, గుచ్చిమి, వెంకటపురం, పెదంకలం, బూర్జ, లక్ష్మీపురం సచివాలయంల పరిధిలోని 11గ్రామ పంచాయతీలకు చెందిన వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర సత్కారం చేయడం జరుగుతుందన్నారు. ఎంపిపి బలగ రవనమ్మ, జెడ్పీటీసీ బాబ్జి, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, 11గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

చంద్రబాబు ఆదేశాలను అనుసరిద్దాం

విశాలాంధ్ర - వేపాడ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరిస్తూ నాయకులంతా పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు డెక్క ఈశ్వరరావు అన్నారు. పార్టీ ఇన్చార్జ్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని విజయకేతనం వైపు తీసు కెళ్లాలని, మనస్పర్ధలకు తావు లేకుండా నాయకులంతా ఒకే తాటిపై నడిచి పార్టీ అభివృద్ధికి కృషి చేయాల న్నారు. అలాగే ఈ నెల 18న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ఐ. టి.డి.పి, టి.ఎన్.ఎస్,ఎఫ్, తెలుగు యువతకు ఈశ్వరరావు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు.

చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా గ్రంథాలయానికి వచ్చిన అతిథి శ్రీ సాయి జూనియర్ కాలేజ్‌లో పని చేయుచున్న స్టాఫ్ ఏ.శ్రీను పిల్లలకు గ్రంధాలయం యొక్క ఉపయోగాలు వివరించారు. దేశ నాయకులు అంబేద్కర్, గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చరిత్రను విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 18 మంది పిల్లలు, స్థానిక గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్, విజయనగరం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర మెడికల్స్ వారి ఆధ్వర్యంలో ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమయింది. ఈ శిబిరంలో 145 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి శస్త్ర చికిత్సలకు ఎంపికైన 55 మందికి విశాఖలోని శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో చికిత్సలు ఉచితంగా చేసి తిరిగి ఎవరి స్వగ్రామాలకు వారిని దిగబెట్టడం జరుగుతుందని సిబ్బంది వెల్లడించారు.

సక్రమంగా విధులు నిర్వహించని జేఎల్ఎంలు

విశాలాంధ్ర - తెర్లాం: సచివాలయం పరిధిలో ఉన్న జేఎల్ఎంలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని మండలంలో విజయరాంపురం గ్రామ సర్పంచ్ బూరి మధుసూదనరావు అన్నారు. వీధి దీపాలు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజలకు విద్యుత్ దీపాల కోసం సర్పంచ్‌గా తానే చొరవ తీసుకుని 10 స్తంభాలు ఎక్కి లైట్లు వేయించుకోవాల్సి వస్తోందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జేఎల్ఎంలు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేటి నుండి గడిమారమ్మ పండగ

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని నల్లబిల్లి గ్రామదేవత శ్రీగడి మారమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవాలు సోమ, మంగళ, బుధవారాలలో అత్యంత వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి అమ్మవారికి దూపదీప నైవేద్యాలు, పూజా కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం అమ్మవారి తొలేళ్ళ ఉత్సవం వేడుకగా నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి 10 గంటల నుంచి డాన్స్ బేబీ డాన్స్ నృత్యప్రదర్శన జనరంజకంగా జరుగుతుంది. అలాగే మంగళవారం అమ్మవారి అనుపు మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే బండ్ల వేషాలు, తీన్మార్ వాయిద్యాలు, రాత్రి 7 గంటల నుంచి డాన్స్ బేబీ డాన్స్ నృత్య ప్రదర్శనలు, రాత్రి 10 గంటల నుంచి గయోపాఖ్యానం, సత్యహరిశ్చంద్ర తదితర పౌరాణిక నాటక ప్రదర్శనలు కదురమ్యంగా ప్రదర్శించనున్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుంది. ఈ ఎడ్ల పరుగు ప్రదర్శనలో విజేతలకు రూ.20వేల నుంచి వెయ్యి రూపాయల వరకు నగదు బహుమతులను అందజేస్తారు.

బూర్జలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని బూర్జ గ్రామ సచివాలయంలోని బూర్జగ్రామంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో ఆదివారం నాడు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 223వ రోజున 67వ సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే జోగారావుకు గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, వైఎస్సార్సీపీ కన్వీనర్లు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభించే ముందుగా గ్రామ శివారులో గల శివాలయం మరియు సాయిబాబా మందిరంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గల నాయుడు వీధి వద్ద నుంచి ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమం ప్రారంభించి ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు తనను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీ దగ్గరకు వెళ్ళమని చెప్పి పంపించారని తెలిపారు. మీకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సవ్యంగా అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని మీ అందరికీ మంచి చేయాలన్నదే జగన్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఎవరికి ఏసమస్య ఉన్నా తక్షణ పరిష్కారంచేసి చూపడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇస్తూ ప్రజా సమస్యలను సహితం వారి ముంగిటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పూర్తిచేసిన సచివాలయంలో 20లక్షల రూపాయలతో అభివృధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. గత నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలుతో మరింత అభివృద్ధి జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, సర్పంచ్ గుత్తావిల్లి దాసు, జడ్పీ టీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపీటీసీ చిన్నం నాయుడు సర్పంచ్లు అన్నం నాయుడు, శ్రీనివాసరావు, బలగ శ్రీనివాస రావు, వెంకటరమణ, శ్రీనివాసరావు, వైకాపా సీనియర్ నాయకులు అర్వీ పార్థసారథి,, పోల ఈశ్వరనారాయణ, బి ముకుంద, గౌరునాయుడు, రెడ్డి అప్పలనాయుడు, సత్యన్నారాయణ, డి నాగరత్నం ఎన్ రామకృష్ణ,, రమేష్, చప్ప సురేష్, తెర్లి సూరవు నాయుడు, మూడడ్ల అప్పలనాయుడు, అల్లు శ్రీనివాసరావు, గొడబప్రమీల, ఈదుబిల్లి అనిత తదితరలతోపాటు అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: భారతీయ జనతా పార్టీ చేపట్టిన 9 సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని వీటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. అనంతరం ప్రచార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీరాజు, బూత్ స్వశక్తి కరణ అమలు కమిటీ సభ్యులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల 19వ తేదీన జరిగిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల హరనాథ్, గద్దె బాబురావు అప్పల చారి , కుసుమంచి సుబ్బారావు పతివాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసీపీ నాయకుల నిరసన

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రం వేపాడలో సోమవారం ఉదయం 9 గంటలకు చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న చంద్రబాబు రోడ్ షోలో పేదలకు పంచిపెట్టే ఇళ్ల పట్టాలు విషయమై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు వేపాడలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి మండలంలోని వివిధ హెూదాల్లో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

క్రికెట్ టోర్నీలో డెంకాడ గ్రామానికి ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర - డెంకాడ: మండలంలోని సింగవరం గ్రామంలో నిర్వహించిన గౌరి వెంకటప్రసాద్‌రావు జ్ఞాపకార్థంగా డెంకాడ పంచాయతీలో భగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో డెంకాడ గ్రామం ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డెంకాడ మండలం సి.మహేష్ యాదవ్ సింగవరం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

డా. వాసా ప్రభావతి స్మారక కవితల పోటీలు

విశాలాంధ్ర - పార్వతీపురం: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా అమృతోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దేశభక్తి - పురోగతి - జాతీయత ప్రధానాంశాలుగా పాలపిట్ట- వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహించారు. ఈ కవితల పోటీకి న్యాయనిర్ణేతగా ప్రముఖ విమర్శకులు ఎం.నారాయణశర్మ వ్యవహరించారు. ఈ కవితల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జూన్ 6న హైదరాబాద్లో జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. ఎన్.రమాదేవి రచించిన శోకం లేని లోకం కవితకు మొదటి బహుమతి రాగా, పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన పల్ల రోహిణి కుమార్ రాసిన రేపటి సూర్యోదయం కోసం కవితకు రెండో బహుమతి లభించింది. మూడో బహుమతి అమృతోత్సవాల ప్రగతి స్ఫూర్తికి(రాజా మానాపురం చంద్రశేఖర్) లభించింది. ఎనిమిది కవితలకు ప్రత్యేక బహుమతులు ప్రకటించారు. అభినవ భారతి - కరిపె రాజ్ కుమార్, సత్యమేవ జయతే - స్వప్న మేకల, వెలుగులు నింపుదాం - అల్లాడి శ్రీనివాస్, వజ్రోత్సవ కానుక దాసరి మోహన్, నా గుండె కాల్చుకుతినే గుద్దె - వేల్పుల రాజు, పొడిచే పొద్దు - బొప్పెన వెంకటేష్, స్వేచ్ఛలేని ప్రాణం మట్టిపటం - శ్రీకాంత్ బింగి, మట్టి తిలకం బి.గోపాల్‌లు రాశారు. పల్ల రోహిణి కుమార్‌ను మన్యం జిల్లాకు చెందిన రచయితలు, కవులు, సాహితీ వేత్తలు, అరసం సాహితీ సభ్యులు అభినందనలు తెలిపారు.

గిరిజన సంఘం

జిల్లా 7వ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కొమరాడ/బెలగాం : జూన్ 16, 17 తేదీల్లో గిరిజన సంఘం 7వ జిల్లా మహా సభలు కురుపాం గ్రామంలో జరుగు సందర్భంగా జిల్లాలో గల అన్ని మండలాల్లో ఉన్న గిరిజనులందరూ వచ్చి పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతూ కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద జరిగే గుమడ సంతలో గిరిజన సంఘం కొమరాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభకు సంబంధించిన గోడ పత్రికలు పట్టుకొని ప్రచారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిరిజన సంఘం నాయకులు సిహెచ్ లక్ష్మి, జూమ్రి ప్రసాదు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు చాలా అన్యాయం చేసే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో గిరిజనులకు అన్యాయం చేస్తూ ఊరుకునేది లేదని కావున గిరిజన హక్కులను కాలరాసే విధంగా లక్షలాదిమంది గిరిజనులకు సంబంధించిన చట్టాలను ఎత్తివేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్ 16, 17 తేదీల్లో కురు పాంలో జరిగే జిల్లా ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి శివున్నాయుడు, రైతు సంఘం నాయకులు ఎ. ఉపేంద్ర, గిరిజన సంఘం మండల కమిటీ నాయకులతోపాటు వివిధ గ్రామాల చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పంటపొలాలకు రహదారి

విశాలాంధ్ర - వంగర: మండలంలో ఓనె అగ్రహారం గ్రామానికి చెందిన మజ్జి శ్రీనివాసరావు తన సొంత నిధులతో పంట పొలా లకు రహదారి నిర్మించారు. సుమారుగా 35 వేల రూపాయలతో ఈ రహదారి ఏర్పాటుకు పూనుకొన్నారు. సుమారుగా 100 ఎకరాల పంట పొలాలకు ట్రాక్టర్లు, నాటు బల్లు వెరావటానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయుకట్టు రైతులు తెలిపారు. ఈ రోడ్డు పంటపొలాల్లో పండిన పంటలను తీసుకు రావటానికి ఇబ్బంది కలుగుతుండటం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన మజ్జి శ్రీనివాసరావు ఆదివారం ఆయన స్వయంగా జేసీబీ పెట్టీ మొక్కలు, చెత్తా చెదరాన్ని తొలగించి రహదారి వెడల్పు చేసి, ఈ రోడ్డుకు అవసరమైన మట్టిని వేయించి నూతన రోడ్డును ఏర్పాటు చేశారు. గత పదేళ్లుగా రహదారి సౌకర్యం లేక పోవటం వల్ల సాగు రైతులు నానా ఇబ్బందులకు గురౌతూ వస్తున్నారు. గతంలో మండల నాయకుల దృష్టికి ఈ విషయాన్ని పలుమార్లు తీసుకెళ్లి నప్పటికీ పెద్దగా స్పందించ పోవటంతో, మానవతా దక్పథంతో స్వంత నిధులు పెట్టి వెలమ కర్ర చివరి నుండి పంట భూములకు రహదారి విస్తరణ పనులు చేపట్టి రైతులకు ఉపయోగకారంగా ఏర్పాటు చేసిన శ్రీనివాసరావును రైతులు అభినందించారు.

సీనియర్ జర్నలిస్టులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - బొబ్బిలి : నారది జయంతి సందర్భంగా ఆదివారం పట్టణం కళాభారతి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు వ్యాస్ బాబు కి, రవి శంకర్ లకు తోటి జర్నలిస్టులు రూంకాన రమేష్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాభారతి ఆడిటోరియం నిర్వహకులు నంబిఆర్ వేణుగోపాల్ నాయుడు, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో దుర్గారావు సంతాప సభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పార్వతీపురం, విజయనగరం ఉమ్మడి జిల్లాల రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల మృతి చెందిన ఎం.దుర్గారావు సంతాప సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా సంఘ చైర్మన్ వై విజయలక్ష్మి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సుబ్బారాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గారావు మృతి చెందడం రజక సంఘాలతో పాటు బీసీ సంఘాలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తూ నూతన కార్యవర్గం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు సిహెచ్ ఆదినారాయణ, రామారావు, మజ్జి అప్పారావు, కే ఆచారి, రజక సంఘ నూతన అధ్యక్షులు తంగేటి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి జంప చిన్న తదితరులు పాల్గొన్నారు.

భూగన్నకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- సీతంపేట: మండలం వజ్జాయిగూడ సచివాలయం పరిధి వజ్జాయిగూడ పంచాయతీలో గత నెల అనగా ఏప్రిల్ 18వ తేదీన ఎగువ వజ్జాయిగూడ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నోటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సవర భుగన్న అనే వ్యక్తి శాసనసభ్యులు దృష్టికి తన బాధను తెలియపరిచారు. ఈ మేరకు స్పందించిన స్థానిక శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి సవర భూగన్నకు ఆర్థిక సహాయంగా రూ2 లక్షల రూపాయలు చెక్కును ముఖ్యమంత్రి వారి సహాయం నిధి నుంచి తీసుకువచ్చి ఇవ్వడం జరిగింది.

విస్తరాకుల తయారీకి కేరాఫ్ వెంకటరమణపేట...

- గ్రామ మహిళలంతా విస్తరాకుల తయారీలోనే నిమగ్నం
- ఏ ఇంట చూసినా విస్తరాకుల కట్టలే

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం జిల్లాలో విస్తరాకుల తయారీకి కేరాఫ్ అడ్రస్సుగా నిలుస్తోంది ఎస్.కోట మండలంలోని వెంకటరమణపేట గ్రామం. గ్రామంలో నివశిస్తున్న 70శాతం మంది మహిళలు ఆర్థిక ఆసరాకు విస్తరాకుల తయారీనే ప్రధాన వృత్తిగా ఎంచుకుని జీవన పోరాటం సాగిస్తున్నారు. ఎస్.కోట మండల కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో వెంకటరమణపేట గ్రామం ఉంది. నివశిస్తున్న ఐదువేల మంది జనాభాకు ప్రధాన వృత్తి వ్యవసాయమే. అయితే గ్రామ మహిళలు అడ్డాకులను ఆరకు, దుంబ్రిగుడ సుంకరమెట్ట కించుమండ, దముకు, కాశీపట్నం తదితర ఏజెన్సీ సంతల నుండి లారీలు, వ్యానుల్లో తెచ్చుకుని విస్తరాకులను సంవత్సరం పొడవునా తయారు చేయడంలోనే పూర్తిగా నిమగ్నమవుతారు. గ్రామంలోకి అడుగుపెడితే ఏ ఇంట చూసినా అడ్డాకుల కట్టలే దర్శనమిస్తుంటాయి. తయారు చేసిన 180 విస్తరాకులను ఒక కట్టగా కట్టి గ్రేడ్లుగా విభజించి అమ్మకం చేస్తుంటారు. గ్రామంలోకి అడుగుపెడితే ఏ ఇంట చూసినా విస్తరాకుల కట్టలే దర్శనమిస్తుం టాయి. తయారు చేసిన 100 విస్తరాకులను ఒక కట్టగా కట్టి గ్రేడ్లుగా విభజించి అమ్మకం చేస్తుంటారు. గ్రేడ్-1 భోజనం ఆకుల కట్ట రూ.140, గ్రేడ్-2 ఆకుల కట్ట రూ.110 చొప్పున టిఫిన్ ఆకుల కట్ట రూ.70లకు విక్రయిస్తామని మహిళలు కె.ఈశ్వరమ్మ, మింది రమణ, డి.సత్యవతి పజ్జాన రమణమ్మ తదితరులు తెలియ జేసారు. ఏజెన్సీ సంతల్లో రెండు ఆకుల కట్టలు కరం బట్టి రూ.800 నుండి రూ.900కి పైగా ధర పలుకుతోందని, అలాగే రవాణా, పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవడంతో విస్తరాకుల తయారీ శారీరక శ్రమగానే మిగులుతోందని విస్తరాకులు తయారీ చేస్తున్న మహిళలు తన ఆవేదన వ్యక్తం చేసారు. తయారు చేసిన విస్తరాకులను వాడే పరిస్థితి లేకపోవడం, ఎక్కువ అడ్డాకులు చిరిగిపోవడం వల్లనే ఇంటిల్లిపాది కష్టపడినా రోజుకు 200 రూపాయలు మించి ఆదాయం రావడం లేదని వారు స్పష్టం చేసారు. మండలం లోని వెంకటరమణపేట, కొత్తూరు, లక్కవరపుకోట మండలంలోని గొలజామ్, వేపాడ మండలంలోని ఆకుల సీతంపేట గ్రామాలకు చెందిన మహిళలు విస్తరాకుల తయారీని ఒక వృత్తిగా పూర్వకాలం నుండి కొనసాగిస్తుండటం విశేషం. ఆయా గ్రామాల వారు తయారు చేసిన విస్తరాకులుడు విశాఖ, విశాఖ జిల్లాలోని కొత్తకోట, తూర్పుగోదావరి జిల్లాలోని అన్నవరం తదితర ప్రాంతాలకు నిత్యం సరఫరా చేస్తుంటారు. ఆయా గ్రామాల్లో ఒక కుటీర పరిశ్రమగా విస్తరాకుల తయారీ వర్ధిల్లుతోంది.

"కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి"

గ్రామంలో 90శాతం మంది మహిళలు విస్తరాకులు కుట్టి దీనిలో నిమగ్నమవుతున్నారు. ఇక్కడి నుండి కుట్టిన విస్తరాకులు సింహాచలం, అన్నవరం దేవస్థానాలతో పాటు ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతున్నాయి. అయితే దీని శ్రమ దళారుల పాలు కావటం జరుగుతోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఎస్.కోటతో పాటు చుట్టు పక్కల లెక్కవరపుకోట, వేపాడ మండలాల్లో విస్తరాకుల తయారీ దారులకు ఉపయుక్తంగా ఉంటుంది.

- జుత్తాడ రామసత్యం, టీడీపీ నేత, వెంకటరమణపేట గ్రామం.

రుణాలు అందజేయాలి..

విస్తరాకుల తయారీని చిన్న తరహా యూనిట్ పరిశ్రమగా గుర్తించి బ్యాంకులు విరివిగా రుణాలు అందజేయాలి. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వీరబ్రహ్మయ్య వెంకటరమణపేటలో విస్తరాకుల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు గల అవకాశాలపై అధికారులకు ప్రతిపాదనలు తయారీ చేసి అందజేయాలని ఆదేశించారన్నారు. ఆ తర్వాత ఆ ప్రతిపాదనలు ఏమయ్యాయో తెలియని పరిస్థితి నెలకొంది. అలాగే ఇక్కడి మహిళలు ఏజెన్సీ ప్రాంతాల నుండి విస్తరాకులను కుట్టేందుకు అవసరమైన అడ్డాకులు తెచ్చుకునేందుకు కలుగుతున్న అవరోధాలను అధికారులు తొలగిస్తే చక్కటి ఆదాయం లభిస్తుంది.

- కనిశెట్టి ఈశ్వరరావు, గ్రామపెద్ద వెంకటరమణపేట